# 59- బిద్అత్ నుండి దూరముండి, ప్రవక్త ﷺ ను అనుసరించుట విధి

﴿ قُلْ إِنْ كُنْتُمْ تُحِبُّونَ اللهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللهُ وَيَغْفِرْلَكُمْ ذُنُوبَكُمْ ﴾ آل عمران ٣١

నీవు ప్రజలకు ఇలా చెప్పుముః మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే నన్ను అనుసరించండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను క్షమిస్తాడు. (3: ఆలె ఇమ్రాన్: 31).

﴿ فَلاَ وَرَبِّكَ لاَ يُؤْمِنُونَ حَتَّى يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لاَ يَجِدُونَ فِي أَنْفُسِهِمْ حَرَجاً مِّمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا تَسْلِيمًا ﴾ النساء ٦٥

నీ ప్రభువు సాక్షిగా! వారు తమ పరస్పర విభేదాల విషయంలో నిన్ను న్యాయ నిర్ణేతగా స్వీకరించనంత వరకు, ఇంకా నీవు ఏ నిర్ణయం చేసినా

**దాని గురించి వారి మనుస్సులలో ఏ మాత్రం సంకోచం లేకుండా దానిని యధాతథంగా శిరసావహించనంత వరకు వారు నిజమైన విశ్వాసులు కాలేరు.** (4: నిసా: 65).

عن عائشة رضي الله عنها قالت: قال رسول الله ﷺ: **((من أحدث في أمرنا هذا ما ليس منه فهو رد))** متفق عليه. وفي رواية: **((من عمل عملا ليس عليه أمرنا فهو رد))**

ప్రవక్త ﷺ ఇలా ఆదేశించారని, విశ్వాసుల మాతృమూర్తి ఆయిషా రజియల్లాహు అన్హా ఉల్లేఖించారుః "**ఇస్లాంలో ఎవరైతే కొత్త విషయాన్ని ప్రవేశపెడతారో అది రద్దు చేయబడుతుంది**". (బుఖారి, ముస్లిం). మరో ఉల్లేఖనంలో ఇలా ఉందిః "**ఏ పని గురించైతే మా ఆదేశం లేదో ఆ పని ఎవరైనా చేసినచో అది రద్దు చేయబడుతుంది, స్వీకరించబడదు**". (ముస్లిం).

عن العرباض بن سارية ﷺ قال: وعظنا رسول الله ﷺ موعظة بليغة، وجلت منها القلوب وذرفت منها العيون، فقلنا: يا رسول الله! كأنها موعظة مودع فأوصنا، قال: **((أوصيكم بتقوى الله والسمع والطاعة وإن تأمَّر عليكم عبد حبشي، وإنه من يعش منكم فسيرى اختلافا كثيرا فعليكم بسنتي وسنة الخلفاء الراشدين المهديين عضوا عليها بالنواجذ، و إياكم ومحدثات الأمور فإن كل بدعة ضلالة))**

ఇర్బాజ్ బిన్ సారియ రజియల్లాహు అన్హు కథనం: ఒకసారి ప్రవక్త ﷺ బ్రహ్మాండమైన ఉపన్యాసమిచ్చారు. హృదయాలు కంపించిపోయాయి. కంటి అశ్రువులు కారాయి. అయితే మేమన్నాముః ఓ ప్రవక్తా! ఇది మీ అంతిమ ప్రసంగంగా మాకు అనిపిస్తున్నది. మాకు వసియ్యత్ చేయండి అనగా ప్రవక్త ﷺ ఈ విధంగా వసియ్యత్ చేశారుః "**అల్లాహ్ కు భయభక్తులు కలిగి ఉండండి. మీ నాయకుడు ఇథోపియాకు చెందిన వ్యక్తి అయినప్పటికి మీరు అతని మాట వినండి. విధేయత పాటించండి. నా తరువాత మీలో బ్రతికియున్నవారు అనేక విబేధాలు చూస్తారు. అలాంటప్పుడు మీరు నా పద్దతి, నా సాంప్రదాయాన్ని మరియు**

**సన్మార్గంపై ఉన్న ఖులఫాయె రాషిదీన్ పద్ధతిని ఆవశ్యకమైనదిగా భావించండి. దాన్ని ఠౌడపళ్ళతో గట్టిగా పట్టుకోండి. జాగ్రత్తా! (ధర్మంలో) క్రొత్త క్రొత్త విషయాలు ప్రవేశపెట్టకండి. ప్రతి క్రొత్త విషయం దుర్మార్గం".** (అబూదావూద్, తిర్మిజి).

وعن جابر ﷺقال: كان رسول الله ﷺ إذا خطب يقول: **((إن خير الحديث كتاب الله وخير الهدي هدي محمد ﷺ وشر الأمور محدثاتها وكل بدعة ضلالة))**

జాబిర్ రజియల్లాహు అన్హు కథనం: ప్రవక్త ﷺ ప్రసంగించినప్పుడల్లా ఇలా ప్రవచించేవారుః **"మంచి మాట అల్లాహ్ గ్రంథం యొక్క మాట, మంచి మార్గం ప్రవక్త ముహమ్మద్ ﷺ మార్గం. అన్ని విషయాల్లో చెడు విషయమేమనగా, కొత్త విషయాల్ని (ఇస్లాం ధర్మంలో) ప్రవేశపెట్టడం. ప్రతి కొత్త విషయము దుర్మార్గం".** (ముస్లిం).

## విశేషాలుః

1- ఇస్లాం ధర్మంలో కొత్త విషయాల్ని (బిద్అత్) ప్రవేశపెట్టడం నిషిద్ధం. అంటే అల్లాహ్ ఆరాధన ప్రవక్త ﷺ పద్దతికి భిన్నమైన పద్దతిలో చేయుట నిషిద్ధం అని భావం.

2- అది కబీర గునాహ్ గా (మహాపాపాల్లో లెక్కించబడుతుంది. అలాంటి ఆచరణ స్వీకరించబడదు.

3- అన్ని రకాల 'బిద్అత్'ల నుండి జాగ్రత్తగా, దూరంగా ఉండుట తప్పనిసరి. అన్నియు చెడ్డవీ మరియు దుర్మార్గము.

4- అల్లాహ్ ప్రేమనూ, క్షమాపణం పొందే మార్గం ప్రవక్త ﷺ అనుచరణలోనే ఉంది.